సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 14 డిసెంబర్ 2024 పేజీలు 8

## క్వార్టర్ ఫైనల్స్ చేరిన ఎంసీసీ క్రికెట్ టోర్నీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంసిసి క్రికెట్ టోర్నమెంట్ దిగ్విజయంగా క్వార్టర్ ఫైనల్స్ చేరింది. 15వ రోజు మొదటి మ్యాచ్ కు ముఖ్యఅతిథిగా 17వ డివిజన్ కార్పొరేటర్ మరకాని సమతా కీర్తి, 16వ డివిజన్ కార్పొరేటర్ దింటకుర్తి సుధా కర్ విచ్చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సురేష్‌కు ట్రోఫీ 2

# దిశ దశ మార్చేందుకే.. 'స్వర్ణాంధ్ర@2047'

- తెలుగు జాతిని అగ్రపథాన నిలపడమే ఏకైక లక్ష్యం
- క్లీన్ ఎనర్జీ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దాలని సంకల్పం
- అధికారం-అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రత్యేక దృష్టి
- 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు
- విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం
- స్వర్ణ ఆంధ్ర @ 2047 విజన్ డాక్యుమెంట్ సీఎం మార్క్
- ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్

వివరాలు మెయిన్‌లో...



## దేశం శక్తిమంతం కావాలంటే కుటుంబాలు
# శక్తివంతం కావాలి



- మాజీ రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు
- ధార్మిక మార్గంలో సాగే జీవన విధానం సమాజానికి మేలు చేస్తుంది
- ఆశ్రమ అభివృద్ధి కోసం ముప్పవరపు ఫౌండేషన్ నుంచి రూ. 5 లక్షల వితరణ

**గన్నవరం, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ :** కుటుంబాలు శక్తిమంతం కావటం ద్వారా సమాజం, తద్వారా దేశం శక్తిమంతం అవుతాయని భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. క్రమశిక్షణ, దైవభక్తి, మంచి ఆహారపు అలవాట్లు, జీవన శైలితో మంచి సమాజం సాకారం అవుతుందని, ఇవి సాధ్యం కావాలంటే ఆధ్యాత్మిక జీవన విధానం అత్యంత ఆవశ్యకమని ఆయన పేర్కొన్నారు. విజయవాడ పర్యటనలో ఉన్న ఆయన, గన్నవరం దగ్గరలోని మిగతా 2లో...

## ప్రజల బాగోగులు చూడడమే
# చంద్రబాబు లక్ష్యం

ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్:** స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరితో పాటు పలువురు మంత్రులు, కలెక్టర్లు, అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ అద్భుతమని, ఈరోజు ఏపీ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసిన రోజు అని కొనియాడారు. స్వర్ణాంధ్ర@2047 విజన్ డాక్యుమెంట్ కోసం చంద్రబాబు అహర్నిశలు శ్రమించారన్నారు. నాడు చంద్రబాబు ఇంటర్నెట్ అంటే నవ్వారని, ఇవాళ పంప్సెతట్నురు కూడా ఇంటర్నెట్ ద్వారా నడిపిస్తున్నారన్నారు. ప్రపంచ దేశాల్లో అత్యధికంగా సంపాదించే జాబితాలో తెలుగు వాళ్లు ఉన్నారంటే దానికి కారణం చంద్రబాబు అన్నారు. పరిపాలన అంటే ప్రజాభవన్నుం కూల్చేయడం కాదని, ప్రజలను అభివృద్ధి మిగతా 2లో...

## పల్లెల్లో రహదారులకు మహర్దశ...
# సంక్రాంతికి 'పల్లెపండుగ'



ఫలిస్తోన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కృషి

మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా రూ.22.5 కోట్ల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు కృషి ఫలిస్తోంది. పల్లెల్లో రహదారులకు మహర్దశ పట్టుకుంది. నియోజకవర్గ వ్యాప్తంగా 22.5 కోట్ల ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో యుద్ధప్రాతిపదికన సిమెంట్ రహదారులను నిర్మిస్తున్నారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పల్లెపండుగ' కార్యక్రమ లక్ష్యాలను 'సంక్రాంతి' నాటికి పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆదేశాలతో అధికారులు చర్యలు చేపట్టారు. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా సిమెంట్ రహదారుల పనులు పురోగతిలో ఉన్నాయి. మైలవరం, రెడ్డిగూడెం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాలతో పాటు, నియోజకవర్గ పరిధిలో మిగతా 2లో...

# జిందాల్ (ఇండియా) లిమిటెడ్ వారి మిలాప్ రిటైలర్ సమావేశం




విజయవాడ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ : దేశంలోని ప్రముఖ ఉక్కు ఉత్పత్తుల తయారీలో ఒకటైన జిందాల్ (ఇండియా) లిమిటెడ్ వారు విజయవాడలో కంపెనీ రిటైలర్ 'మిలాప్' సమావేశం ఈరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా జిందాల్ న్యూకోలర్+ పూత వేసిన ప్రీమియం శ్రేణిని షీట్లను విడుదల చేస్తున్నట్లు సగర్వంగా ప్రకటించినది. ఈ ప్రాంతంలోని రిటైలర్లను కలసి వారితో సంభాషించుటకు పరస్పర అవగాహన పొందుటకు ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజీవ్ శుక్లా (సేల్స్ హెడ్, షీట్స్ డివిజన్), నవీన్ వల్లం (స్టేట్ హెడ్) పాల్గొన్నారు. కంపెనీ అధీకృత పంపిణీదారు రూఫింగ్‌తో కలిసి 'ఈ మిలాప్' సమావేశం నిర్వహించారు. వివిధ ప్రాంతం నుండి సుమారు 85 మంది రిటైలర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జిందాల్ (ఇండియా) లిమిటెడ్ బ్రాండ్ వ్యాన్‌ను ఈసందర్భంగా రాజీవ్ శుక్లా ఫ్లాగ్ ఆఫ్ చేసారు. ఈ ప్రాంతంలో తమ జిందాల్ ఉనికిని మరింత పటిష్ట పరచుటకు,ఉత్పత్తులను విస్తరించుటకు అనుగుణంగా ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిందాల్ న్యూకలర్+ ను ఆవిష్కరించటం ప్రధాన ఆకర్షణ. ఇది అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కలిగి చూడ ముచ్చటతో దీర్ఘకాలిక మన్నిక కలిగి ఉంటుంది. దీనికి వేయబడిన ప్రత్యేక పూత వలన ఇది త్రుప్పును నిరోధిస్తుంది, రంగు పోవటాన్ని నివారిస్తుంది. ఈ కార్యక్రమంలో ఉక్కు ఉత్పత్తుల శ్రేణి యొక్క ప్రదర్శన ఏర్పాటు చేశారు. దేశంలోని తూర్పు,దక్షిణ ప్రాంత విఫణిలో "జిందాల్ (ఇండియా) లిమిటెడ్ ఇప్పటికే ప్రముఖ సంస్థలలో ఒకటిగా స్థిరపడింది. ఈ మిలాప్ రిటైలర్ సమావేశం జిందాల్ (ఇండియా) లిమిటెడ్ వారి ప్రీమియం ఆఫర్లు, సరికొత్త ఆవిష్కరణల గురించి ప్రముఖ రిటైలర్లకు అవగాహన కల్పించడంలో ఎంతో సహకరించినట్లు జిందాల్ (ఇండియా) లిమిటెడ్ ప్రతినిధి ఈ సందర్భంగా చెప్పారు. అంతేకాక ఈ ప్రాంతం కోసం కంపెనీ ప్రణాళికల గురించి, రిటైలర్ల నుండి స్వయంగా అభిప్రాయాలను అడిగి తెలుసుకోవటం,వారి సవాళ్లను పరిష్కరించటం చేసారు. జిందాల్ (ఇండియా) లిమిటెడ్ ప్రారంభం నుండి దేశ నిర్మాణ కార్యక్రమాలకు కట్టుబడి ఉంది, ఇటీవలే, కంపెనీ 0.6 మిలియన్ ఎం.టి వ్యూహాత్మక సామర్థ్య విస్తరణను ప్రకటించింది. ఈ విస్తరణ ప్రధానంగా కోటెడ్ ఫ్లాట్ ఉత్పత్తుల కోసం కొత్త మార్గాలపై దృష్టి పెడుతుంది, జిందాల్ ప్రస్తుత తయారీ ఉత్పత్తిని పెంచడానికి, సౌర,గృహోపకరణాల వంటి కొత్త విభాగాల్లోకి విస్తరించడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నాది. జిందాల్ (ఇండియా) లిమిటెడ్ కలర్-కోటెడ్ షీట్లకు మార్కెట్‌లో, ముఖ్యంగా తూర్పు భారతదేశంలో విస్తృతంగానూ,దేశవ్యాప్తంగా గణనీయమైన ఉనికిని కలిగి ఉంది. జిందాల్ ఉత్పత్తులు విస్తృతమైన డీలర్ నెట్‌వర్క్ ద్వారా దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయి ఉన్నాయని ఈ సందర్భంగా జిందాల్ ప్రతినిధులు వివరించారు.

## విస్పర్ & అనన్య పాండే వారి రివల్యూషనరీ
# కర్వ్‌వేర్ అల్ట్రా ప్యాడ్‌తో పీరియడ్స్ గురించిన వాస్తవాన్ని తెలుసుకోండి

విజయవాడ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ : మీ కోసం మాత్రమే రూపొందించినట్టుగా ప్యాడ్ నిజంగా మీకు సరిపోతుందా? లీక్‌లు, అసౌకర్యం లేకుండా, మృదువుగా ఉంటూ, ప్రతి బిందువు ప్యాడ్ మూలం వద్దనే గ్రహించబడుతుందా? విస్పర్, భారతదేశంలోని ప్రముఖ స్త్రీ పరిశుభ్రత బ్రాండ్, విస్పర్ అల్ట్రా అప్ టు నో గ్యాప్ నో లీక్స్‌తో పీరియడ్ ప్రొటెక్షన్‌ని పునర్నిర్వచించటానికి తయారు చేయబడింది. ప్రపంచంలోని మొట్టమొదటి కర్వ్‌వేర్ టెక్నాలజీని కలిగి ఉంది, ఇది స్త్రీ శరీరం యొక్క ఆకృతులకు సజావుగా సరిపోయేలా రూపొందించబడింది, ఎటువంటి ఖాళీలు, లీక్‌లు లేకుండా,రోజంతా మృదువైన, సౌకర్యవంతమైన అనుభూతిని అందిస్తుంది. విస్పర్ అల్ట్రా మీతో ఉంటూ అత్యుత్తమ రక్షణతో పాటు, మృదుత్వం,సౌకర్యాన్ని అందిస్తుంది, అదే సమయంలో మహిళలు తమ రోజులోని ప్రతి క్షణాన్ని ఆత్మవిశ్వాసంతో స్వీకరించేలా చేస్తుంది. ఈ ఉద్యమంలో విస్పర్‌తో చేరిన, బాలీవుడ్ నటి అనన్య పాండే విస్పర్ అల్ట్రా బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించబడింది, పీరియడ్ ప్రొటెక్షన్‌ని అందించడానికి,వారి పీరియడ్స్‌ను నమ్మకంగా,సౌకర్యంగా అనుభ వించాలనే బ్రాండ్ యొక్క నిబద్ధతను విస్తరించింది. ఈ భాగస్వామ్యం ద్వారా, అనన్య విస్పర్‌లో చేరి, స్త్రీలు/అమ్మాయిలు ఎదుర్కొంటున్న వాస్తవ కాల సమస్యల గురించి, విస్పర్ భారతదేశంలో మొదటిసారిగా దాని పరిష్కారాలను ఎలా సృష్టించింది అనే దాని గురించిన చర్చలకు నాయకత్వం వహిస్తుంది. ఈ గేమ్ - ఛేంజ్ ఆవిష్కరణ సందర్భంగా, విస్పర్ ముంబైలో అనన్య,డాక్టర్, ఎంబ్రియాలజిస్ట్,సైంటిస్ట్ - డా. తనయ నరేంద్ర (డాక్టర్ క్యూటెరస్ అని ప్రసిద్ధి చెందారు) పాల్గొనే ప్రత్యేక ఈవెంట్‌ను నిర్వహించింది. పీరియడ్ సవాళ్లు, రుతుక్రమ ఆరోగ్యం చుట్టూ ఉన్న అనుమానాలు, అవమానాలు,కర్‌టవేర్ టెక్నాలజీ వంటి ఆవిష్కరణలు నిజమైన వినియోగదారు అవసరాలను ఎలా పరిష్కరిస్తాయి అనే విషయాల గురించి ఇద్దరూ నిజాయితీగా సంభాషణలో నిమగ్నమయ్యారు. ఈ ఈవెంట్ లైవ్ ప్రొడక్ట్ ప్రదర్శనను కూడా ప్రదర్శించింది, ఇది అ




త్యుత్తమ ఋతు పరిశుభ్రత పరిష్కారాలను అందించడంలో విస్పర్ యొక్క నిబద్ధతను హైలైట్ చేస్తుంది. మిస్టర్ గిరీష్ కళ్యాణరామన్ వైస్ ప్రెసిడెంట్,కేటగిరీ హెడ్ - ఫెమినిన్ కేర్, ప్రొక్టర్ & గ్యాంబు,ల్ ఇండియా ఇలా అన్నారు, "విస్పర్‌లో, ఇన్నోవేషన్ అనేది మహిళల నిజమైన అవసరాలను నిజంగా అర్థం చేసుకోవడం,వారు ఎదుర్కొంటున్న రోజువారీ సవాళ్లను పరిష్కరించడం. విస్పర్ అల్ట్రా అప్ టు నో గ్యాప్ నో లీక్స్ అనేది కేవలం ప్యాడ్ కంటే ఎక్కువే. ఇది స్త్రీలు ప్రతి నెలా ఎదుర్కొనే నిజమైన పీరియడ్ సమస్యలకు ప్రతిస్పందన - లీకేజీలు, అసౌకర్యం,రక్షణ యొక్క నిరంతర ఆందోళనలతో సతమతమయ్యే మహిళల కోసం మహిళలచే రూపొందించబడింది, మేము భారతదేశ వ్యాప్తంగా వారి చిరాకులను,అవసరాలపై నిజమైన అంతర్దృష్టులను పొందాము. పీరియడ్ కేర్ అనేది ఒకే పరిమాణానికి సరిపోదని మేము అర్థం చేసుకున్నాము. అందుకే మేము స్త్రీ శరీరం యొక్క ప్రత్యేకమైన ఆకృతులకు సరిపోయే ప్యాడ్‌ని సృష్టించాము, రక్షణకు మించిన సౌలభ్యం,మృదుత్వాన్ని అందిస్తాము. విస్తృతమైన పరిశోధనతో, మేము ఆధునిక మహిళల డైనమిక్, బహుముఖ జీవితాలకు అనుగుణంగా ఒక పరిష్కారాన్ని సృష్టించాము, వారి ఋతుస్రావం సమయంలో కూడా ప్రతి రోజూ నమ్మకంగా కదలడానికి వారిని శక్తివంతం చేస్తాము."

# జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

చల్లపల్లి మేజర్ న్యూస్ : కృష్ణాజిల్లా 25వ మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక గుంటూరు బాపనయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 15 16 17 తేదీలలో సిపిఎం కృష్ణాజిల్లా 25వ మహాసభలు చల్లపల్లి లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 15వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు చల్లపల్లిలోని అమరవీరుల స్థూపం నుండి సెంటర్ వరకు భారీ ప్రజా ప్రదర్శన జరుగుతుందని, సాయంత్రం నాలుగు గంటలకు ఏటీఎం సెంటర్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. దివి తాలూకా ప్రాంతంలో చల్లపల్లి జమీందారుకు వ్యతిరేకంగా జరిగిన భూ పోరాటంలో అమరులైన 41 మంది అమరవీరుల జ్ఞాపకార్థం ఆయా గ్రామాల నుండి అమరుల ప్రభలు, కళారూపాలతో ప్రదర్శనగా పార్టీ శ్రేణులు పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు ఎస్. పుణ్యవతి, రాష్ట్ర కమిటీ సభ్యులు వై వెంకటేశ్వరరావు, హరిబాబులు పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు. 16,17 తేదీలలో స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే 200 మంది అతిథులతో సభ జరుగుతుందని తెలిపారు.




ఈ సభలో గత జిల్లా మహాసభల నుండి ఇప్పటివరకు సిపిఎం పార్టీ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన పలు ప్రజా పోరాటాల పై సమీక్ష నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రజల పక్షాన చేయాల్సిన ఉద్యమాల రూపకల్పన చేయనున్నట్లు వివరించారు. ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు వేలాదిగా తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని నరసింహారావు కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు, మహమ్మద్ కరీముల్లా పాల్గొన్నారు.



## టొయోటా కిర్లోస్కర్ మోటర్ నుంచి సరికొత్త క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్

విజయవాడ మేజర్ న్యూస్ : "సెడాన్ టు ది కోర్"గా రూపొందించబడిన పూర్తి సరికొత్త క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనాన్ని టొయోటా కిర్లోస్కర్ మోటర్ ఆవిష్కరించింది. కార్బన్ న్యూట్రల్ లక్ష్యాలను సాధించడంలో తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, పూర్తి సరికొత్త క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనం అధునాతన 5వ తరం హైబ్రిడ్ టెక్నాలజీని కలిగి ఉంది. ఈ కొత్త మోడల్ అత్యాధునికమైన సేఫ్టీ ఫీచర్లు, మెరుగైన ఎక్స్‌టీరియర్స్, ఇంటీరియర్లు, సౌకర్యవంతమైన సాంకేతికత అనుసంధానితతో సాటిలేని అధునాతనతను తెస్తుంది. ఇది 3200 ఆర్పీఎం వద్ద 221 ఎన్ఎం టార్క్‌ను అందిస్తుంది. ఎలక్ట్రానిక్‌గా నియంత్రిత నిరంతర వేరియబుల్ ట్రాన్స్‌మిషన్‌తో జత చేయబడిన ఈ వాహనం మృదువైన, డైనమిక్ డ్రైవింగ్ అనుభవాన్ని నిర్ధారిస్తుందని టొయోటా కిర్లోస్కర్ మోటర్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మసకాజు యోషిమురా పేర్కొన్నారు.

## సముద్రాల మధుబాబు మరణం పార్టీకి లోటు





నందిగామ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్: పట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు,సముద్రాల మధుబాబు గత కొంతకాలంగా అనారోగ్యంతో హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందారు. ఎమ్మెల్సీ అరుణ్ కుమార్, మాజీ ఎంఎల్ఏ జగన్మోహనరావు నందిగామ పట్టణంలోని వారి నివాసానికి చేరుకొని ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి, అంతిమయాత్రలో పాల్గొని నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికీ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య ప్రముఖులు, పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నాగమల్లేశ్వరి మృతదేహానికి నివాళులర్పించిన కొనకళ్ళ, కాగిత



పెడన, మేజర్ న్యూస్ : మున్సిపల్ కౌన్సిల్లో గల ఏకైక టిడిపి కౌన్సిల్ సభ్యురాలని పోగొట్టుకోవటం దురదృష్టకరమని ఆర్టీసీచైర్మన్ కొనకళ్ళ నారాయణ, నియోజక వర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ 14 వ వార్డు టిడిపి కౌన్సిల్ సభ్యురాలు అనుముల నాగమల్లేశ్వరి అనారోగ్యంతో మృతి చెందడంతో కౌన్సిల్లో ఉన్న ఏకైక టిడిపి సభ్యురాలని పోగొట్టుకోవడం దురదృష్టకరమని తెలిపారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోపాలరావు, టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.

## ఫసల్ బీమాకు 15 చివరి తేదీ

ఘంటసాల, మేజర్ న్యూస్: ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అప్లై చేసుకోవడానికి 15 వ తేదీ అని మండల వ్యవసాయ అధికారి కే మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంటలకు నష్టం జరిగిన సంధర్భాలలో రైతులకు భీమా ఫసల్ భీమ యోజన కల్పించుటకు ప్రధాన మంత్రి పథకం తోడుగా ఉంటుందన్నారు. చాలా తక్కువ ప్రేమయం రైతులు సాగు చేసిన పంటలకు భీమా సౌకర్యం కల్పించటం జరుగుతుందన్నారు. 2024-25 పంటకాలంలో మినుము, పెసలు, మొక్కజొన్న సాగు చేసే రైతులు దగ్గరలో గ్రామ సచివాలయం సిఎస్సి, సెంటర్ మీ సేవా కేంద్రం ను సంప్రదించి పట్టాదారు పాసు పుస్తకం లేదా సిసిఆర్సి కార్డులు (కౌలు రైతులు), ఆధార్, బ్యాంకు ఫాసుపుస్తకం, ఫోన్ నెంబరు, తదితర పత్రాలు చొప్పున ప్రీమియం మొత్తంగా చెల్లించిన రైతులు భీమా పథకంనకు పరిగణించబడతారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో సంబంధించి 15 వ తేదీన రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తెలిపారు.







# స్వర్ణాంధ్ర@2047 విజన్‌కు అధునాతన సాంకేతికతతో బందోబస్తు



**కార్యక్రమము బందోబస్త్‌ను స్వయంగా పరిశీలించిన రాష్ట్ర డి.జి.పి. సి.హెచ్ ద్వారకా తిరుమలరావు**

**బందోబస్తు నిర్వహణపై డి.జి.పి.కి వివరించిన ఎన్.టి.ఆర్. జిల్లా సీపీ ఎస్.వి.రాజ శేఖర బాబు**

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో శుక్రవారం జరిగిన స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఇతర మినిస్టర్లు, ఎం.పి.లు, ఎం.ఎల్.ఏ.లు, అధిక సంఖ్యలో ప్రముఖులు, ప్రజలు పాల్గొంటున్న నేపధ్యంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు నేతృత్వంలో ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అత్యంత పకడ్బందీగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఈ బందోబస్త్‌లో శాంతి భద్రతల నేపధ్యంలో స్టేడియంలోనికి వెళ్ళు వారిని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత మాత్రమే లోనికి పంపడం జరిగింది. అదేవిధంగా అన్ని శాఖల వారితో సమన్వయం చేసుకుని ఎక్కడా తొక్కిసలాట జరుగకుండా వచ్చిన వారికి కేటాయించిన ప్రదేశాలలో కూర్చునే విధంగా చేశారు. అదేవిధంగా ట్రాఫిక్ పరంగా ముఖ్య ప్రాంతాలలో, ముఖ్య జంక్షన్ లలో ఎక్కడా ట్రాఫిక్ అంతరాయాలు కలుగకుండా ఉండేందుకు,కార్యక్రమానికి విచ్చేసిన వారి వాహనాలను నిర్ణిత ప్రదేశాలలో పార్క్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా బందోబస్తు ఏర్పాట్లలో సిబ్బంది ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని అధికారులు స్వయంగా పర్యవేక్షించారు. పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు వినూత్నంగా లైవ్ డ్రోన్ కెమెరాలు ఆధునాతన కెమెరాల ద్వారా పూర్తి కార్యక్రమాన్ని స్టేడియంలో ఏర్పాటు చేసిన మినీ కమాండ్ కంట్రోల్ (ఫాల్కాన్ వాహనం) ద్వారా పర్యవేక్షిస్తూ బందోబస్తు నిర్వహణలో ఎప్పటికప్పుడు అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు అందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలకంగా వ్యవహరించారు. ఈ నేపధ్యంలో రాష్ట్ర డి.జి.పి. సి.హెచ్ ద్వారకా తిరుమలరావు స్వర్ణాంధ్ర @2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమ బందోబస్త్ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ క్రమంలో స్టేడియం పరిసర ప్రాంతాలను పరిశీలించి అనంతరం స్టేడియంలో ఏర్పాటు చేసిన మినీ కమాండ్ కంట్రోల్ (ఫాల్కాన్ వాహనం) నుండి పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ మళ్ళింపులు, రూట్ బందోబస్త్, ట్రాఫిక్ బందోబస్త్ స్టేడియం పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన బందోబస్త్ గురించి నగర పోలీస్ కమీషనర్ వివరించగా డి.జి.పి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. అనంతరం స్వర్ణాంధ్ర @2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలకంగా వ్యవహరించిన పోలీస్ అధికారులను అభినందించారు. టెక్నాలజీని వినియోగించుకుని స్మార్ట్ గా, పకడ్బందీగా బందోబస్త్ ఏర్పాటు చేసినందుకు పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబుని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐ.జి.లు జి.వి.జి.అశోక్ కుమార్, రవి ప్రకాష్, డి.ఐ.జి.లు గోపినాద్ జెట్టి, సి.హెచ్. విజయరావు, కమాండెంట్ కే.వి.మురళీకృష్ణ, మల్లికా గార్గ్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## 6వ రోజు మీ భూమి మీ హక్కు రెవిన్యూ సదస్సు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శుక్రవారం బందరు మండలం, తాళ్లపాలెం పంచాయితీలో రెవిన్యూ డివిజినల్ అధికారి కె.స్వాతి,కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గోపు సత్యనారాయణ,,క్లస్టర్ ఇన్చార్జి లంకె శేషగిరి, డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ల నాగరాజు,గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు జొన్నల సూర్యనారాయణ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ అధ్యక్షతన 6వ రోజు మీ భూమి మీ హక్కు రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలురకాల రెవిన్యూ సమస్యలు పరిష్కరించబడతాయి అన్నారు. ఆనంతరం గోపు సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి నిన్నటికి ఆరు నెలలు పూర్తి అయిందని హర్షం వ్యక్తం చేసారు,కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన కార్యక్రమాలు అనగా మెగా డీఎస్సీ,పెన్షన్ నగదు 4000 రూపాయలకు పెంపు,లండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ పునరుద్ధరణ, స్కిల్ డెవలప్మెంట్ తదితర అంశాలను గుర్తు చేసారు.ఈ కార్యక్రమంలో జొన్నల బాబురావు, కొక్కిలిగడ్డ జయకృష్ణ, రెవిన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యునికి ఘనసత్కారం

**సభ్యత్వాల నమోదులో చురుకైన పాత్ర**

**అభినందించిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు**

**జి.కొండూరు మేజర్ న్యూస్:** మైలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడిని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఘనంగా సత్కరించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు బొడ్డు రమేష్ స్వచ్ఛందంగా 400కు పైగా టీడీపీ సభ్యత్వాలు నమోదు చేశారు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపుమేరకు బూత్ నెంబర్ 278లో ప్రజలను చైతన్యపరిచి టీడీపీ సభ్యత్వ నమోదు చేయడంలో ముఖ్యభూమిక పోషించారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో ఎంతో ఉత్సాహంగా పనిచేసిన బొడ్డు రమేష్ ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి, మాజీ మంత్రి ఆలపాటి రాజా, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు గొల్లపూడిలోని దత్త కళ్యాణ మండపంలో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల ఆత్మీయ సమావేశం సందర్భంగా ఘనంగా సత్కరించి అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు నమోదు చేయాలని కోరారు. స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మెరుగైన జమునోపాధిపై మండల స్థాయి శిక్షణ

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో వివిధ మండల స్థాయి అధికారులకు, గ్రామ సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శులు (గ్రేడ్ 1-6), సచివాలయ సిబ్బందికి మండల స్థాయిలో శిక్షణా తరగతులను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం, రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ నిధులతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి,పంచాయతీ రాజ్ శిక్షణా సంస్థ అధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ ఆవశ్యకత, పంచాయతీ అభివృద్ధి సూచిక, లోకల్ ఇండికేటర్ ఫ్రేమ్ వర్క్, జి.పి.డి.పి ఆక్టివిటీస్ గురించి,9 థీమ్స్ పేదరికం లేని మెరుగైన జీవనోపాదులు కలిగిన,ఆరోగ్యవంతమైన, బాలహిత, సమృద్ధిగా నీరు కలిగిన, పచ్చదనం పరిశుభ్రత,స్వయం సమృద్ధిగా మౌలిక సదుపాయములు, సామాజిక న్యాయము,భద్రత, సుపరిపాలన, మహిళా స్నేహపూర్వక గ్రామం తదితర అంశములపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాని అభివృద్ధి అధికారి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలను సక్రమంగా రూపొందించుకొని అమలు చేయడం ద్వారా సుస్థిరాభివృద్ధి ల క్ష్యాలు సాధించటం గురించి వివరించారు, కోర్సు డైరెక్టర్, ఎంపిడిఓ. డి.సుబ్బారావు సహాయ కోర్సు డైరెక్టర్ గా ఏపీఎం ఎం పాండు రంగ ప్రసాద్ వ్యవహరించగా, హాజరై శిక్షకులుగా మండల స్థాయి అధికారులు వ్యవహరించారు.

## వైసీపీ నేతలతో మాజీ సీఎం వైయస్ జగన్ సమావేశం



**నందిగామ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని కంచికచర్ల, వీరులపాడు మండల ముఖ్య నాయకులతో కలిసి మాజీ ముఖ్యమంత్రివ వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంపు కార్యాలయం ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ కలిశారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశం లో ఆవుల రమేష్ బాబు, ముత్తారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, ప్రముఖ ఆడిటర్ మద్దుకూరి సాయి, సహనాజీ బేగం, మార్త రజని, చింత రవి, పాటిబండ్ల హరి జగన్నాధరావు, చాన్ బహదూర్ లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు



**మొవ్వ (డిసెంబర్ 13) మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శుక్రవారం అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్స వం పురస్కరించుకొని విద్యార్థులకు వక్తృత్వ, క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా కళా శాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కరుణ శ్రీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అవతరణకు అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎం సుందర్రావు జి సురేష్ బాబు బి శివ నాగేశ్వరరావు డాక్టర్ ఎల్ వి కృష్ణారావు పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజశేఖర్ స్వామి దేవస్థానంలో కర్పూర జ్యోతి ప్రజ్వలన



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాజశేఖర్ స్వామి వారి దేవస్థానంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కర్పూర జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. శుక్రవారం అరుణాచలేశ్వరుడు కొలువై ఉన్న అరుణాచల గిరిపై దివ్య జ్యోతి వెలిగించే శుభ సందర్భంగా అవనిగడ్డ రాజశేఖర్ స్వామి వారి దేవస్థానంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అవనిగడ్డ విభాగం, ఆర్యవైశ్య మహిళా సంఘముల ఆధ్వర్యంలో అరుణాచల శివనామ స్మరణ చేస్తూ వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ కర్పూర జ్యోతి నిర్వహించారు చన్నగిరి మల్లి కాంబ, కొల్లిపర రాధాకృష్ణ,వి శ్రీనివాస రావు, దేసు శేషు, కోడూరు పవన్ లతోపాటు పలువురి సహకారంతో కార్యక్రమాన్ని భక్తి పూర్వకంగా నిర్వహించారు.







# స్వర్ణాంధ్ర@2047 విజన్‌కు అదునాతన సాంకేతికతతో బందోబస్తు



## కార్యక్రమమ బందోబస్తును స్వయంగా పరిశీలించిన రాష్ట్ర డి.జి.పి. సి.హెచ్ ద్వారకా తిరుమలరావు

## బందోబస్తు నిర్వహణపై డి.జి.పి.కి వివరించిన ఎన్.టి.ఆర్. జిల్లా సీపీ ఎస్.వి.రాజ శేఖర బాబు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** విజయవాడ ఇందిరా గాంధి మున్సిపల్ స్టేడియంలో శుక్రవారం జరిగిన స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఇతర మినిస్టర్లు, ఎం.పి.లు, ఎం.ఎల్.ఏ.లు, అధిక సంఖ్యలో ప్రముఖులు, ప్రజలు పాల్గొంటున్న నేపధ్యంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు నేతృత్వంలో ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అత్యంత పకడ్బందీగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఈ బందోబస్త్‌లో శాంతి భద్రతల నేపధ్యంలో స్టేడియంలోనికి వెళ్ళు వారిని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత మాత్రమే లోనికి పంపడం జరిగింది. అదేవిధంగా అన్ని శాఖల వారితో సమన్వయం చేసుకుని ఎక్కడా తొక్కిసలాట జరుగకుండా వచ్చిన వారికి కేటాయించిన ప్రదేశాలలో కూర్చునే విధంగా చేశారు. అదేవిధంగా ట్రాఫ్ఫిక్ పరంగా ముఖ్య ప్రాంతాలలో, ముఖ్య జంక్షన్ లలో ఎక్కడా ట్రాఫిక్ అంతరాయాలు కలుగకుండా ఉండేందుకు,కార్యక్రమానికి విచ్చేసిన వారి వాహనాలను నిర్ణిత ప్రదేశాలలో పార్క్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా బందోబస్తు ఏర్పాట్లలో సిబ్బంది ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని అధికారులు స్వయంగా పర్యవేక్షించారు. పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు వినూత్నంగా లైవ్ డ్రోన్ కెమెరాలు ఆధునాతన కెమెరాల ద్వారా పూర్తి కార్యక్రమాన్ని స్టేడియంలో ఏర్పాటు చేసిన మినీ కమాండ్ కంట్రోల్ (ఫాల్కాన్ వాహనం) ద్వారా పర్యవేక్షిస్తూ బందోబస్తు నిర్వహణలో ఎప్పటికప్పుడు అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు అందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలకంగా వ్యవహరించారు. ఈ నేపధ్యంలో రాష్ట్ర డి.జి.పి. సి.హెచ్ ద్వారకా తిరుమలరావు స్వర్ణాంధ్ర @2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమ బందోబస్త్ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ క్రమంలో స్టేడియం పరిసర ప్రాంతాలను పరిశీలించి అనంతరం స్టేడియంలో ఏర్పాటు చేసిన మినీ కమాండ్ కంట్రోల్ (ఫాల్కాన్ వాహనం) నుండి పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫ్ఫిక్ మళ్ళింపులు, రూట్ బందోబస్త్, ట్రాఫ్ఫిక్ బందోబస్త్ స్టేడియం పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన బందోబస్త్ గురించి నగర పోలీస్ కమీషనర్ వివరించగా డి.జి.పి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. అనంతరం స్వర్ణాంధ్ర @2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలకంగా వ్యవహరించిన పోలీస్ అధికారులను అభినంధించారు. టెక్నాలజీని వినియోగించుకుని స్మార్ట్ గా, పకడ్బందీగా బందోబస్త్ ఏర్పాటు చేసినందుకు పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబుని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐ.జి.లు జి.వి.జి.అశోక్ కుమార్, రవి ప్రకాష్, డి.ఐ.జి.లు గోపినాద్ జెట్టి, సి.హెచ్. విజయరావు, కమాండెంట్ కే.వి.మురళీకృష్ణ, మల్లికా గార్గ్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## 6వ రోజు మీ భూమి మీ హక్కు రెవిన్యూ సదస్సు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శుక్రవారం బందరు మండలం, తాళ్లపాలెం పంచాయితీలో రెవిన్యూ డివిజినల్ అధికారి కె.స్వాతి,కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గోపు సత్యనారాయణ,,క్లస్టర్ ఇన్చార్జి లంకె శేషగిరి, డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ,గ్రామ తెలుగుదేశం పార్టీ అద్యక్ష్యులు కొనకళ్ల నాగరాజు,గ్రామ జనసేన పార్టీ అద్యక్ష్యులు జొన్నల సూర్యనారాయణ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ అధ్యక్షతన 6వ రోజు మీ భూమి మీ హక్కు రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలురకాల రెవిన్యూ సమస్యలు పరిష్కరించబడతాయి అన్నారు. ఆనంతరం గోపు సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి నిన్నటికి ఆరు నెలలు పూర్తి అయిందని హర్షం వ్యక్తం చేసారు,కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన కార్యక్రమాలు అనగా మెగా డీఎస్సీ,పెన్షన్ నగదు 4000 రూపాయలకు పెంపు,లండ్ టైటిలులింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ పునరుద్ధరణ, స్కిల్ డెవలప్మెంట్ తదితర అంశాలను గుర్తు చేసారు.ఈ కార్యక్రమంలో జొన్నల బాబురావు, కొక్కిలిగడ్డ జయకృష్ణ, రెవిన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ నేతలతో మాజీ సీఎం వైయస్ జగన్ సమావేశం



**నందిగామ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని కంచికచర్ల, వీరులపాడు మండల ముఖ్య నాయకులతో కలిసి మాజీ ముఖ్యమంత్రివ వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంపు కార్యాలయం ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ కలిశారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.ఈ సమావేశం లో ఆవుల రమేష్ బాబు, ముత్తారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, ప్రముఖ ఆడిటర్ మద్దుకూరి సాయి, సహనాజీ బేగం, మార్త రజని, చింత రవి, పాటిబండ్ల హరి జగన్నాధరావు, చాన్ బహదూర్ లు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యునికి ఘనసత్కారం

### సభ్యత్వాల నమోదులో చురుకైన పాత్ర

### అభినందించిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు

**జి.కొండూరు మేజర్ న్యూస్:** మైలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడిని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఘనంగా సత్కరించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు బొడ్డు రమేష్ స్వచ్ఛందంగా 400కు పైగా టీడీపీ సభ్యత్వాలు నమోదు చేశారు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపుమేరకు బూత్ నెంబర్ 278లో ప్రజలను చైతన్యపరిచి టీడీపీ సభ్యత్వ నమోదు చేయడంలో ముఖ్యభూమిక పోషించారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో ఎంతో ఉత్సాహంగా పనిచేసిన బొడ్డు రమేష్ ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి, మాజీ మంత్రి ఆలపాటి రాజా, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు గొల్లపూడిలోని దత్త కళ్యాణ మండపంలో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల ఆత్మీయ సమావేశం సందర్భంగా ఘనంగా సత్కరించి అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు నమోదు చేయాలని కోరారు. స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు



**మొవ్వ (డిసెంబర్ 13) మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శుక్రవారం అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్స వం పురస్కరించుకొని విద్యార్థులకు వక్రత్వ, క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా కళా శాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కరుణ శ్రీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అవతరణకు అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎం సుందర్రావు జి సురేష్ బాబు బి శివ నాగేశ్వరరావు డాక్టర్ ఎల్ వి కృష్ణారావు పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## మెరుగైన జమునోపాధిపై మండల స్థాయి శిక్షణ

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో వివిధ మండల స్థాయి అధికారులకు, గ్రామ సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శులు (గ్రేడ్ 1-6), సచివాలయ సిబ్బందికి మండల స్థాయిలో శిక్షణా తరగతులను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం, రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ నిధులతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి,పంచాయతీ రాజ్ శిక్షణా సంస్థ అధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ ఆవశ్యకత, పంచాయతీ అభివృద్ధి సూచిక, లోకల్ ఇండికేటర్ ఫ్రేమ్ వర్క్, జి.పి.డి.పి ఆక్టివిటీస్ గురించి,9 థీమ్స్ పేదరికం లేని మెరుగైన జీవనోపాదులు కలిగిన,ఆరోగ్యవంతమైన, బాలహిత, సమృద్ధిగా నీరు కలిగిన, పచ్చదనం పరిశుభ్రత,స్వయం సమృద్ధిగా మౌలిక సదుపాయములు, సామాజిక న్యాయము,భద్రత, సుపరిపాలన, మహిళా స్నేహపూర్వక గ్రామం తదితర అంశములపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాని అభివృద్ధి అధికారి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలను సక్రమంగా రూపొందించుకొని అమలు చేయడం ద్వారా సుస్థిరాభివృద్ధి ల క్ష్యాలు సాధించటం గురించి వివరించారు, కోర్సు డైరెక్టర్, ఎంపిడిఓ. డి.సుబ్బారావు సహాయ కోర్సు డైరెక్టర్ గా ఏపీఎం ఎం పాండు రంగ ప్రసాద్ వ్యవహరించగా, హాజరై శిక్షకులుగా మండల స్థాయి అధికారులు వ్యవహరించారు.

## రాజశేఖర్ స్వామి దేవస్థానంలో కర్పూర జ్యోతి ప్రజ్వలన



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాజశేఖర్ స్వామి వారి దేవస్థానంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కర్పూర జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. శుక్రవారం అరుణాచలేశ్వరుడు కొలువై ఉన్న అరుణాచల గిరిపై దివ్య జ్యోతి వెలిగించే శుభ సందర్భంగా అవనిగడ్డ రాజశేఖర్ స్వామి వారి దేవస్థానంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అవనిగడ్డ విభాగం, ఆర్యవైశ్య మహిళా సంఘముల ఆధ్వర్యంలో అరుణాచల శివనామ స్మరణ చేస్తూ వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ కర్పూర జ్యోతి నిర్వహించారు చన్నగిరి మల్లి కాంబ, కొల్లిపర రాధాకృష్ణ,వి శ్రీనివాస రావు, దేసు శేషు, కోడూరు పవన్ లతోపాటు పలువురి సహకారంతో కార్యక్రమాన్ని భట్టి పూర్వకంగా నిర్వహించారు.

## చెరువులో గుర్రపు డెక్కన్ తొలగించండి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామ చంద్రపురం చెరువులో గుర్రపు డెక్కను తొలగించా లని గ్రామ ప్రజలు కోరు తున్నారు. రామచంద్రపు రం పంచాయతీలోని దక్షిణ చిరువోలు లంక ప్రాంతా నికి సంబంధించిన ఎత్తిపో తల పథకం ఉన్న చెరువు లో గుర్రపు డెక్కన్ తొలగించాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.చెరువు మొత్తం గుర్రపు డెక్కతో నిండిపోయిందని, దీనివల్ల ఆయా గ్రామాల ప్రజలకు అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఘనంగా ఇంధన పరిరక్షణ దినోత్సవం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకులు డా.వై.ఎన్. సిహెచ్.రవిబాబు ఆధ్వర్యం లో శుక్రవారం ఇంధన పరి రక్షణ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మానికి గ్రూప్ డైరెక్టర్, నావిగేషన్ అండ్ ఎంబెడెడ్ కంప్యూటర్స్, ఆర్.సి.ఐ. డి ఆర్ డిఓ హైదరాబాద్ సిహెచ్ విజయ శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై క్షిపణి నిర్మాణంలో ప్రాథమిక అంశాలను గురించి, క్షిపణిలో రకాలు, క్షిపణి నిర్మాణంలో వస్తున్న సాంకేతిక, భారతీయ సాంకేతిక శాస్త్ర విజ్ఞాన రంగంలో క్షిపణి శాస్త్రం సాధించిన ప్రగతి గురించి వివరించారు. భారతీయ శాస్త్ర సాంకేతిక విజ్ఞాన ప్రగతి గురించి విద్యార్థులకు విద్యార్థులకు విజ్ఞానమును అందించిన ఈ కార్యక్రమమును ఏర్పాటు చేసిన రవి బాబుని, జి జ్యోతిర్మయిని ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపకులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అవనిగడ్డ మండలంలో విద్యుత్ అంతరాయం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ మండలం కోడూరు రోడ్ లో గల పాత సబ్ స్టేషన్‌లో మరమత్తులు కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఉయ్యూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి కృష్ణ నాయక్ తెలిపారు. సబ్ స్టేషన్ పరిధి లో గల అవనిగడ్డ గ్రామము లోని కొంత మేరకు, పులిగడ్డ, మొదుమూడి, అశ్వరావుపాలెం, రామచంద్రపురం,సౌత్ చిరువోలులంక, గ్రామములకి, నాగాయలంక రోడ్ లో గల కొత్త సబ్ స్టేషన్ పరిధిలో అవనిగడ్డ గ్రామము లోని కొంత మేరకు ఉదయం 08:00 గంటల నుంచి 12:00 గంటల వరకు విద్యుత్ అంతరాయము కలుగును కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## సీసీ రోడ్డు నిర్మాణపు పనులు ప్రారంభం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో గ్రామాలు సమగ్ర అభివృద్ధి సాధిస్తున్నాయని చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు అన్నారు. శుక్రవారం పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి పథకం నిధులు రూ.3.80లక్షలతో చల్లపల్లి నారాయణరావునగర్ లో నూతన సీసీ రోడ్డు నిర్మాణపు పనులను ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. చల్లపల్లి ఎంపీపీ కోట విజయరాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారిలతో కలిసి రాంబాబు పనులను ప్రారంభించారు. పీఆర్ ఏఈ బొప్పన శ్రీనివాసరావు, ఈవో పివి. మాధవేంద్రరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ తోట కనకదుర్గ, జనసేన నేతలు బొందలపాటి వీరబాబు, సూదాని నందగోపాల్, మిరియాల జితేంద్ర, టీడీపీ నేత జాబీర్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట వేదికగా జీ తెలుగువారి పెళ్లిసందడి..

**ఈ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు..**

**మీ జీ తెలుగులో!**




**విజయవాడ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ :** అశేష ప్రేక్షకాదరణతో విజయవంతంగా కొనసాగుతున్న సీరియల్స్, ప్రత్యేక కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న ఛానల్ జీ తెలుగు. రెట్టింపు వినోదాన్ని ఎప్పటికప్పుడు ప్రత్యేక కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లే జీ తెలుగు తాజాగా జగ్గయ్యపేట వేదికగా అభిమానులకు అద్భుత అవకాశాన్ని అందించింది. మీ అభిమాన జీ తెలుగు సీరియల్స్ చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి, కలవారి కోడలు కనకమహాలక్ష్మి నటీనటులు తమ అభిమానులను నేరుగా కలిసేందుకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించింది. అభిమాన ప్రేక్షకుల మధ్య ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ ముఖ్యఅతిథిగా కోలాహలంగా జరిగిన కార్యక్రమం 'జీ తెలుగువారి పెళ్లిసందడి' ఈ ఆదివారం, డిసెంబర్ 15న మధ్యాహ్నం 12 గంటలకు మీ జీ తెలుగులో.. తప్పక చూడండి! జగ్గయ్యపేటలోని గంటల శకుంతలమ్మ కళాశాల గ్రౌండ్ వేదికగా జీ తెలుగు వారి పెళ్లిసందడి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి యాంకర్ రవి, రీతూ చౌదరి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. భారత సంప్రదాయ ఆచారాలకు, ఆధునిక వినోదాన్ని మేళవించి తెలుగు వివాహాల సారాంశాన్ని అందంగా వివరించిన ఈ కార్యక్రమం ఆద్యంతం అద్భుతమైన ప్రదర్శనలతో నిండిపోయింది. నిఖిత,పూజ తమ ఎనర్జిటిక్ ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. జానపద గాయకుడు పల్సర్ బైక్ రమణ తన పాపులర్ పాటలతో పల్లెటూరి అందాన్ని జోడించగా, ఆర్పీ పట్నాయక్ 'చిరుగాలి వీచెనే'తోపాటు పలు పాటలు పాడి ప్రేక్షకులను అలరించారు. సంప్రదాయ వివాహవేడుకలో కీలకమైన జీలకర్ర బెల్లం, తలంబ్రాలు, పూల బంతి వంటి ఉత్సాహభరితమైన ఆచారాల మేళవింపుతో ఈ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. అభిమానుల కేరితంలు, చప్పట్లతో సందడిగా సాగిన జీ తెలుగువారి పెళ్లిసందడి కార్యక్రమంలో చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి, కలవారి కోడలు కనకమహాలక్ష్మి సీరియల్స్ నటీనటులు చెరగని అనుభూతులు పంచారు. ఘనంగా జరిగిన ఈ సరదా సంబరాన్ని జీ తెలుగు వేదికగా మీరూ మిస్ కాకుండా చూసేయండి! జగ్గయ్యపేటలో ఘనంగా జరిగిన జీ తెలుగువారి పెళ్లిసందడి, ఈ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మీ జీ తెలుగులో.. తప్పక చూడండి!

# ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ను వెంటనే విడుదల చెయ్యాలి

## వైసీపీ అభిమాని గౌతమ్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పుష్ప-2 సినిమా రిలీజ్ సందర్భంగా హైదరాబాద్ లోని సంధ్య 70ఎంఎం థియేటర్ కు అల్లు అర్జున్ వెళ్లగా అకస్మాత్తుగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతిచెందగా థియేటర్ యాజమాన్యంతో పాటు అల్లు అర్జున్ ను కూడా బాధ్యుడిని చేస్తూ చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో బిఎన్ఎస్ యాక్ట్ సెక్షన్ - 105, 118(1), ఆర్/డబ్ల్యూ 3(5) ప్రకారం కేసు నమోదు కాబడిన విషయం, వెంటనే జరిగిన సంఘటన పట్ల చింతిస్తూ స్పందించిన అల్లు అర్జున్ మృతురాలి కుటుంబానికి 25 లక్షల రూపాయలు చెల్లించడమే కాక బాధిత కుటుంబానికి అండగా ఉంటానని తెలిపిన విషయం అందరికి తెలిసిందే. దురదృష్టవశాత్తు జరిగిన ఆ సంఘటనతో అల్లు అర్జున్‌కు ఎలాంటి ఉద్దేశ్యపూర్వకమైన ప్రమేయం లేనప్పటికీ, మృతురాలి కుటుంబం నుండి అల్లు అర్జున్ పై ఎలాంటి పిర్యాదు చేరినప్పటికి కేసు నమోదు చెయ్యటమే కాక అల్లు అర్జున్ ను అరెస్ట్ చేసి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి జ్యూడిషల్ రిమాండ్ కి పంపాలని చూడటం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందనే అనుమానాలు కలుగుతున్నాయని గౌతం అన్నారు. పుష్ప -2 సినిమా భారత దేశ చలన చిత్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక బాక్స్ ఆఫీస్ వసూళ్లు చెయ్యటం, ఇంటర్నేషనల్ స్టార్ గా ఉన్నత స్థాయికి వెళ్లిన అల్లా అర్జున్ ఎదుగుదల చూడలేక ఈ తరహా అక్రమ అరెస్ట్ జరిగిందనే విషయం సామాన్యులకు సైతం అర్థం అవుతుంది. 14-07-2015 వ తేదీన గోదావరి పుష్కరాల సందర్భంగా అప్పుడు ముఖ్య మంత్రిగా ఉన్న చంద్ర బాబు నాయుడు రాజమండ్రి పుష్కర ఘాట్ కు వెళ్లిన సందర్భం లో జరిగిన తొక్కిసలాటలో -27 మంది చనిపోగా దానిపై ఎలాంటి కేసు నమోదు కాకపొగా అధికార యంత్రాంగం అది కేవలం ఒక దురదృష్టకర సంఘటనగా చూపి చేతులు దులుపుకున్న విషయం తెలిసిందే. తన ప్రమేయం కానీ ఉద్దేశ్యపూర్వకమైన తప్పిదం కానీ లేకుండా జరిగిన సంఘటన ఆధారంగా చేసుకొని ఇలాంటి కక్ష పూరిత చర్యలకు పాల్పడి అల్లు అర్జున్ ని అరెస్ట్ చెయ్యటాన్ని తీవ్రంగా కండిస్తూ అల్లు అర్జున్ ని వెంటనే స్టేషన్ బెయిల్ పై విడుదల చెయ్యాలని వైసీపీ అభిమాని గౌతమ్ తెలంగాణ పోలీస్ యంత్రాంగాన్ని డిమాండ్ చేస్తున్నారు..

**బెయిల్ మంజూరు పై హర్షం వ్యక్తం చేసిన గౌతం**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కు గౌరవ తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చెయ్యటంతో న్యాయవ్యవస్థపై మరింత నమ్మకం పెరిగిందని వైసీపీ అభిమాని బడే గౌతమ్ అన్నారు రాజకీయ దురుద్దేశంతో పెట్టిన తప్పుడు కేసు నుండి అల్లు అర్జున్ నిర్దోషిగా బయటపడాలని కోరుకుంటూ, హైకోర్ట్ మధ్యంతర బెయిల్ మంజూరు చెయ్యటంపట్ల గౌతమ్ హర్షం వ్యక్తం చేశారు.

# స్విచ్ మొబిలిటీ లిమిటెడ్ వారిచే విద్యుత్తుతో నడిచే రెండు సిటీ బస్సులు ఆవిష్కరణ



**విజయవాడ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ :** ఈనాడు విద్యుత్ వాహనాలకు గిరాకి పెరుగుతున్నాది. దీనిని దృష్టిలో ఉంచుకుని అశోక్ లేలాండ్ సంస్థ అనుబంధం, హిందూజా గ్రూపు సంస్థలలో ఒకటైన ప్రముఖ విద్యుత్తు బస్సులు, తేలికపాటి వాణిజ్య వాహనాలు తయారుచేసే సంస్థ స్విచ్ మొబిలిటీ లిమిటెడ్ వారు రెండు రకాల విద్యుత్ తో నడిచే సిటీ బస్సులు స్విచ్ ఇఐవి12, స్విచ్ ఇ1 తయారు చేసారు. ఈ రెండు వాహనాలను రోడ్డు రవాణా, రహదారుల శాఖ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆవిష్కరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అశోక్ పి.హిందూజా, చైర్మన్, హిందూజా గ్రూపు సంస్థలు,పారిశ్రామిక సంస్థల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ రెండు విద్యుత్తు బస్సులలో మొదటిది స్విచ్ ఇఐవి 12 భారతీయ విఫణి (మార్కెట్ ) కోసం ప్రవేశ పెట్టారు. ఇది 400 ం కిలో వాట్ నకు మించిన స్కేలబుల్ బ్యాటరీ సామర్థ్యం కలిగిన భారత దేశపు మొట్టమొదటి లో- ఫ్లోర్ సిటీ బస్సు. ఇది దేశీయంగా రూపొందించి అభివృద్ధి చేయబడినది. పట్టణ నగర ప్రయాణాలకు అనువైనది. 39 మంది కూర్చోవటానికి సౌకర్యంగా భద్రతా, విశ్వసనీయత కలిగి ఈ తరహా వాహనాలలో అగ్రగామిగా ఉండటమే కాక ఆపరేటర్లకు మంచి ఆదాయాన్ని అందిస్తాయి. ఇక రెండవ బస్సు స్విచ్ ఇ1 యూరప్ మార్కెట్ కోసం రూపొందించినది. బస్సులు ఆవిష్కరణ సందర్భంగా అశోక్ పి.హిందూజా, చైర్మన్, హిందూజా గ్రూపు మాట్లాడుతూ " ప్రధాన మంత్రి మేక్ ఇన్ ఇండియాకు అనుగుణంగా ఈ బస్సులు భారదేశం, ప్రపంచం కోసం దేశీయంగా తయారుచేబడ్డాయి అన్నారు. స్విచ్ మొబిలిటీ లిమిటెడ్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ బస్సులను దేశంలోని చక్కని రహదారి మౌలిక సదుపాయాలకు అనుగుణంగా రూపొందించినట్లు చెప్పారు. నరేంద్ర మోది దూరదృష్టి,దానిని అమలు చేసే నితిన్ గడ్కారి వలెనే ఇది సాధ్యపడింది అన్నారు. మనదేశంలో వాహన కాలుష్యాన్ని నివారించుటకు స్విచ్ ఇఐవి 12 ప్రారంభించటం,స్పెయిన్ కోసం స్విచ్ ఇ1 ఫ్లాగ్ చేయటం హిందూజా గ్రూపు,అశోక్ లేలాండ్ సంస్థలకు ఒక గర్వకారణమని ఈ సందర్భంగా మాట్లాడిన స్విచ్ మొబిలిటీ లిమిటెడ్ సంస్థ చైర్మన్ ధీరజ్ హిందూజా అన్నారు. భవిష్యత్తు హరితదనం దిశగా సాగేందుకు వీలుగా ఈ నూతన వాహన శ్రేణిని అభివృద్ధి చేస్తాము అన్నారు. స్విచ్ మొబిలిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహేష్ బాబు మాట్లాడుతూ " మా గ్లోబల్ ఆర్కిటెక్చర్ పై రూపొందిన ఈ రెండు కొత్త ఉత్పత్తులను మనదేశం,యూరప్ కోసం ఆవిష్కరించటానికి మేము చాల సంతోషిస్తున్నాము అన్నారు. అత్యాధునిక విద్యుత్ వాహన సాంకేతికతలను వినియోగించుకుని అత్యుత్తమ సామర్థ్యత, భద్రతా,సౌకర్యవంతంగా ఈ లో-ఫ్లోర్ విద్యుత్ బస్సులు రూపొందించినట్లు చెప్పారు. ఈ బస్సులలో అనేక భద్రతా పరమైన అంశాలు సౌకర్యాలు ఉన్నాయి అన్నారు. స్త్రీలకు ప్రత్యేకంగా సీట్లు, సి.సి.కెమరాలు, దివ్యాంగుల కోసం వీల్ చెయిర్ ర్యాంపులు, అందమైన ఇంటీరియర్, సువిశాలమైన పనోరమిక్ గ్లాస్ ఏరియా వంటి ఎన్నో సదుపాయాలు కలిగి ఉన్నాయి అన్నారు.

# సంగీత విభావరిలో పాల్గొని ప్రావీణ్యం పొందాలి



ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు జానకీ లక్ష్మి దంపతులను సత్కరించిన సింగర్ గాదిరాజు సుభాషిణి

## సింగర్ శుభాషిణికి ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్.ఆర్.

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తనకు గాయని కావాలని బయట భక్తి గీతాలను ఆలపించాలని ఎంతో అభిరుచి వుండేదని తనకు హైదరాబాదు నగరం లోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో కార్తీక మాసంలో భక్తి గీతాలను పాడే అవకాశం కల్పించిన ఆధ్యాత్మిక సేవకులు ఎస్ ఎస్ ఆర్ ఆంజనేయులుకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని సింగర్ గాదిరాజు శుభాషిణి పేర్కొన్నారు. ఆమె 42 రోజులు చేసిన శివ దీక్షను విరమించారు. ఈ సందర్భంగా ఆమె ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు జానకి లక్ష్మి దంపతులను నూతన వస్త్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను తిరుపతి పద్మావతీ ఉమెన్స్ కళాశాలలో డిగ్రీ చదువుతున్న రోజుల్లో పాటలంటే ఎంతో మక్కువ వుండేదని నెల్లూరు జిల్లా లోని గూడూరులో జరిగిన పాటల పోటీల్లో పాల్గొని మొదటి బహుమతి కైవసం చేసుకున్నానన్నారు. అప్పటి నుండి విద్యార్ధి దశలో పాటల పోటీలలో పాల్గొని మొదటి బహుమతి పొందుతున్నట్లు చెప్పారు. అయితే తాను సాఫ్ట్ వేర్ ఉద్యోగంలో బిజీగా ఉన్నందున కొంత కాలంగా విరామం తీసుకున్న తనను ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు ప్రోత్సహించారని, వారి స్ఫూర్తితో "శ్రీధరమల్లె" వారి ఆధ్వర్యంలో జరిగిన సంగీత విభావరి, పరమేశ్వరుని సేవకులకు సత్కారం అనే కార్యక్రమంలో పాల్గొని భక్తి గీతాలు ఆలపించానని వివరించారు. ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు మాట్లాడుతూ తనకు కళారంగంపై ఎంతో అభిరుచి వుందని శ్రీ సీతారామ స్వామి ఆలయం, శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో అన్నమాచార్య కీర్తనలు పాడిన గాయకులను సత్కరించానన్నారు. మనసు ఉల్లాసానికి, అధిక మానసిక వొత్తిడి తగ్గించేందుకు కళారాధన, సంకీర్తనలు, కీర్తనలు దోహదపడతాయని చెప్పారు. మనలో దాగివున్న కళాభిరుచిని చాటుకోవాలని ప్రతిరోజూ ఖాళీ సమయంలో కొంత సమయం సంగీతానికి కేటాయించాలన్నారు. ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు, జానకీ లక్ష్మి దంపతులు ఆమె చేపట్టిన శివ దీక్ష మంచి ఫలితాలను ఇస్తుందని, ఆమె ఉద్యోగం సంగీత విభావరి కార్యక్రమంలో తరచూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# మహనీయుల విగ్రహాలను మచిలీపట్నంలో కానీ, విజయవాడలో కానీ ఏర్పాటు చేయాలి



## కేడీసీసీ బ్యాంకు ను దేశంలో రెండోస్థానంలో నిలిపాను

### ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

**గన్నవరం, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ :** మహనీయులు పుట్టినిల్లు కృష్ణాజిల్లా అని... ఆ జిల్లా వ్యక్తిగా రైతులకు తాను ఎప్పుడు అండగా ఉంటానని గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ స్పష్టం చేశారు. గన్నవరం నియోజకవర్గంలోని నిడమానూరు గ్రామంలో శుక్రవారం 29.50 లక్షల మేర నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. తొలుత శాస్త్రోక్తంగా పూజలు జరిపి రిబన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ ఏ లక్ష్యాలతో ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం ఏర్పాటయ్యిందో ఆ లక్ష్యాలకు అనుగుణంగా కార్యవర్గం, అధికారులు పని చేయాలని సూచించారు. ఎంతో చరిత్ర ఉన్న కృష్ణాజిల్లా ఆరు నియోజకవర్గాలకు పరిమితం కావడం బాధాకరమని అన్నారు. కృష్ణాజిల్లాకు చెందిన మహనీయుల విగ్రహాలను మచిలీపట్నంలో కానీ విజయవాడ లో కానీ ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు తన వంతు సహకారం అందిస్తానని వెల్లడిం చారు. తాను కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ గా పనిచేసిన సమయంలో బ్యాంక్ అభివృ ద్ధికి ఎంతో కృషి చేశానని గుర్తు చేశారు. 15 కోట్ల ఉన్న ఆదాయాన్ని 60 కోట్ల కు తీసుకువెళ్లి దేశంలో రెండో స్థానంలో నిలిపానని చెప్పారు. 100 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించానని తెలిపారు. అన్న నందమూరి తారకరామా రావు స్ఫూర్తితో సంస్కరణలకు శ్రీకారం చుట్టి బ్యాంకు ను అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ సీఈవో శ్యామ్ మనోహర్ , మేనేజర్ రంగా రాజు , సూపర్వైజర్ రమేష్ , స్టాఫ్ అసిస్టెంట్ రవికుమార్ , మండల పార్టీ అధ్యక్షుడు గొడ్డళ్ల చిన్న రామారావు , నాయకులు బండి వెంకట్రావు (నాని) అయినంపూడి వెంకటేశ్వరరావు, గోపాలకృష్ణ, కానూరు యుగంధర్ , అడుసుమిల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిలో నూతన పాలకవర్గం మార్క్ కనపడాలి

## ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్



**గన్నవరం, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ :** గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని నూతన కార్యవర్గానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ సూచించారు. గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు శుక్రవారం జరిగిన నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ గా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు , కమిటీ సభ్యులు గా నాగ ప్రసాద్ , సులోచన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ గన్నవరం ఆస్పత్రిని అభివృద్ధి చేయాలని శాసన సభలో ప్రభుత్వాన్ని కోరానని గుర్తు చేశారు. అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న ఈ ప్రాంతంలో ఆసుపత్రి అరకొర వసతులతో అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరమని అన్నారు. పంచాయతీ నుండి 5 లక్షల రూపాయల నిధులు, ఎండిఓ కార్యాలయం నుండి ఐదు లక్షలు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిలో నూతన కార్యవర్గం మార్క్ కనపడాలని సూచించారు. పేద వర్గాలకు అందుబాటులో వైద్యం ఉండాలని ఇంటి వద్దకే వెళ్లి రక్త పరీక్ష లు చేయాలని, నూతన కార్యవర్గానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రాబోయే కాలంలో ఆసుపత్రి అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆసుపత్రి దశా దిశా మారుస్తానని స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి రాబోయే బడ్జెట్లో గన్నవరం ఆసుపత్రి అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతానని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గన్నవరం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే యార్లగడ్డ స్పష్టం చేశారు.

## విజయవాడ ఈఎస్ఐ హాస్పిటల్ బోర్డు మెంబర్‌గా పూజారి రాజేష్



**నందిగామ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ :** ఏలూరు పట్టణం నుండి ప్రకాశం జిల్లా పరిధి వరకు ఈఎస్ఐ చందా చెల్లింపు చేయు కార్మికులకు, వారి పైన ఆధారపడిన కుటుంబ సభ్యులందరికీ వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న విజయవాడ గుణదల ఈఎస్ఐ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడిగా నందిగామ వాసి పూజారి రాజేష్‌ను ఎన్నిక చేసినట్లుగా హాస్పిటల్ బోర్డు చైర్మన్, సూపరింటెండెంట్ డాక్టర్ వి.జ్యోతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పూజారి రాజేష్ దేశ వ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్యా సంస్థలకు కార్మిక చట్టాల విభాగం మేనేజర్ గా కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నారు. గడచిన 13 సంవత్సరాలలో ఇరు తెలుగు రాష్ట్రాలలో వేల మంది ఈఎస్ఐ కార్మికులకు వైద్య రీత్యా, ఈఎస్ఐ నుండి కార్మికులకు వచ్చు వివిధ ప్రయోజనాలను అందివ్వడంలో, అవగాహన సదస్సులు ఆరోగ్య క్యాంపులు నిర్వహణ గావించి కార్మిక పక్షపాతిగా పేరుగాంచారు. ఆయన కృషికి ఫలితంగా ఈ పదవికి ఎంపిక చేశారు.

# నేడే నీటి సంఘాలకు ఎన్నికలు

## అవనిగడ్డ మండలంలో మూడు నీటి సంఘాలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ మండలంలో శనివారం మూడు నీటి సంఘాలకు సంబంధించి ఎన్నికలు జరగనున్నాయి అశ్వారావు పాలెం, మోదుమూడి, వేకనూరు నాగాయలంక డిసి కి సంబంధించి నీటి సంఘాల ఎన్నికలు శనివారం జరిగనున్నాయి. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఎన్నికల ప్రక్రియలో మూడు విభాగాలలో జరగనున్నాయి. ఒకటి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం లేకుంటే పోటీ చేస్తే చేతులు ఎత్తే విధానం అది కూడా కాకుంటే రహస్య ఓటు తో ఎన్నికలు నిర్వహించినట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. ఒక్కొక్క నీటి సంఘానికి 12 మంది టీసీ సభ్యులు ఉంటారని వీరిలో కాలవ పైన ఆరుగురు కాలువ కింద ఆరుగురు తప్పని సరిగా ఉండాలని 12 మంది లేనప్పుడు ఆరుగురు పోటీ చేసినప్పుడు ముగ్గురు కాలువ పైన మరో ముగ్గురు కాలు కింద రైతులు ఉండాలని నీటి సంఘాలకు పోటీ చేసే అభ్యర్థులు నీటి బకాయిలు ఉండకూడదని ఆయన చెప్పారు. ఒకవేళ పెండింగ్లో ఉంటే అక్కడ వీఆర్వో అందుబాటులో ఉండి నీటి సెస్ పన్ను చెల్లించ వచ్చున్నారు. పోటీ చేసే వారికి మద్దతుగా ప్రతిపాదించేవారు ఒక్కొక్కరికి ముగ్గురు చొప్పున సంతకాలు చేయాలన్నారు. మధ్యాహ్నం 12 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని మధ్యాహ్నం నుండి నీటి సంఘ అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలు జరుగుతాయని వీటిలో కూడా కాల్వ కింద ఎత్తున ఒకరు పై ఎత్తులో ఒకరు ఉండాలని పోటీ చేసే ప్రతి ఒక్కరు కూడా నామినేషన్ పత్రాలను దాఖలు చేయాలని నామినేషన్ పత్రాలు కూడా అధికారులు సక్రంగా పరిశీలించాలన్నారు చేతులెత్తే విధానంలో ఓటింగ్ జరిగితే ఓటర్లైన రైతులు వారి యొక్క కుడి చేతిని పైకి ఎత్తాలి అన్నారు మోదుమూడి నీటి సంఘానికి సంబంధించి 2304 మంది రైతులు, అశ్వారావు పాలెం నీటి సంఘానికి సంబంధించి 2125 రైతులు, వేకనూరు గ్రామం నీటి సంఘానికి 1778 మంది ఆయకట్టు రైతులు ఉన్నారన్నారని అధికారులు వివరించారు.

## బాల్యవివాహాలు అక్రమ రవాణా అరికడదాం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు తో పాటు మహిళల అక్రమ రవాణా ను అరికడదాము అని మచిలీపట్నం సీడీపీఓ కే గ్లోరీ అన్నారు. మండల స్థాయి కిషోర్ వికాసం కార్యక్రమం శుక్రవారం నాడు స్థానిక కార్యాలయంలో జరిగింది. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఉపాధి అవకాశాలు కలిగించే వృత్తి విద్యా కోర్సులను అభ్యసించాలన్నారు. అలాగే లైంగిక వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కూడా సిడిపిఓ పిలుపునిచ్చారు. ఈ విషయాలపై గ్రామస్థాయిలోని అధికారులకు శిక్షణ ఇచ్చారు.అలాగే సంపూర్ణ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల కూడా వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏపిఎం సత్యనారాయణ ఎప్రాయమ్ వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ ఆర్పిష్ట జూనియర్ కాలేజీ లెక్చరర్ విజయ శ్రీ యోగ మాస్టర్ మల్లికార్జునరావు పోలీస్ డిపార్ట్మెంట్ శక్తి టీం వారు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. వీరితో పాటు గ్రామస్థాయిలో ఉన్న వెల్ఫేర్ అసిస్టెంట్లు మహిళా పోలీసులు హై స్కూల్ ఉపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు మండల సూపర్వైజర్ లు కృష్ణకుమారి విజయ కుమారి లక్ష్మి మాలతీ దేవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ సిస్టం అందజేత





**నందిగామ, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శుక్రవారం గ్రామస్తులు కూనపనేని భాస్కర్ రావు కంప్యూటర్ సిస్టం అందచేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు బెల్లంకొండ సాంబశివరావు మాట్లాడుతూ ప్రార్థించే పెదవులు కన్నా.. సాయం చేసే చేతులు మిన్న.. అంటూ పేద పిల్లల చదువులకు సాయం చేసే ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ముక్కపాటి నరసింహారావు, ఎస్ ఏం సి చైర్మన్ రాజారావు, రెబ్బగొండ్ల సుబ్బారావు, ఉపాధ్యాయులు మురళి, వెంకట్, శ్రీ లక్ష్మీ, బాలాజీ, జానిమియా, నాగులు మీరా, జగదీష్, నాగేశ్వరావు, సీఆర్పీ నూకరాజు పాల్గొన్నారు.

# ఘనంగా కోట వీరబాబు జన్మదిన వేడుకలు





**చందర్లపాడు, డిసెంబర్ 13, మేజర్ న్యూస్:** చందర్లపాడు టిడిపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు టిడిపి రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి, నందిగామ నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇన్చార్జి కోట వీరబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు నియోజకవర్గం నుండి పార్టీ శ్రేణులు హాజరై వీరబాబు కు శాలువా తో సత్కరించి, పలువురు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మేకల సుధాకర్, బొందల రామకృష్ణ, మన్యం సాంబశివరావు, నూకయ్య, షేక్ సైదా, వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎనీ టైం నగదు సేవలు

**మొవ్వ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్:** భారతీయ స్టేట్ బ్యాంక్ కూచిపూడి శాఖ కార్యాలయంలో ఎనీ టైం నగదు లావాదేవీల మిషన్ ను ఆ బ్యాంకు రీజనల్ మేనేజర్ ఎస్ సుబ్రహ్మణ్యం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు పనిచేయని సమయాల్లో ఎనీ టైం డిపాజిట్ తో పాటు నగదు ఉపసంహరణ సేవలు ఈ మిషన్ ద్వారా ఖాతాదారులు సద్వినియోగపరచుకోవచ్చన్నారు. ఖాతాదారుల సౌకర్యార్థం భారతీయ స్టేట్ బ్యాంక్ కూచిపూడి శాఖలో ఈ అవకాశం కల్పిస్తున్నామని, ఖాతాదారులు సద్వినియోగపరుచుకుని నగదు లావాదేవీలను ఎనీ టైం జరుపుకోవచ్చని ఆర్ ఎం సుబ్రమణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ బీ.డీ.హెచ్. వి. వి. ఎస్. ఎస్. నాగ కుమార్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి క్రైస్తవుడు సన్మార్గంలో నడవాలి





**పామర్రు డిసెంబర్ 13 మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన తోటవల్లూరులోని మరనాత విశ్వాస సమాజం చర్చిలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారని కుల, మత ప్రాంతాలకు అతీతంగా ఈ వేడుకలు నిర్వహించటం గొప్ప విషయమన్నారు. సెమీ క్రిస్మస్ యొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియజేశారు. ఈ ప్రతి క్రైస్తవుడు తన తప్పులను తెలుసుకుని వాటిని సరిదిద్దుకుని సన్మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరూ క్రీస్తు సందేశాన్ని ఆచరిస్తూ ముందుకు సాగాలని క్రైస్తవులకు సూచించారు. ఏ వ్యక్తి అయితే తన తప్పులను ప్రతిరోజు సరి చేసుకుంటారో ఆ వ్యక్తులు దేవుణ్ణి అనతి కాలంలోనే చూడటం జరుగుతుందని కుమార్ రాజా ఈ సందర్భంగా పేర్కొన్నారు. చర్చి పాస్టర్ వల్లూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర గౌడ సంక్షేమ – అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ క్రీస్తు ఆరాధికులు దేవుని మార్గంలో, శాంతి బాటలో పయనించాలని, సాటివారికి సాయం చేయాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలలో భాగంగా కుమార్ రాజా, గురుమూర్తి లు కేక్ కట్ చేశారు. పాస్టర్ చంద్రశేఖర్ అదే విధంగా ఇతర పాస్టర్లు వల్లూరు సాల్మన్ రాజు, రాజేష్ తదితరులకు సెమీ క్రిస్మస్ కేకును తినిపించి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. సెమీ క్రిస్మస్ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్నటువంటి క్రీస్తు ఆరాధికులు అందరూ క్యాండిల్ ఆరాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్రైస్తవ సోదరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు గోపయ్య, వల్లూరు రాంబాబు, తెలుగుదేశం నాయకులు తటుకూరి రమణ, సుదర్శన్, గొరిపర్తి శీను, గ్రామపంచాయతీ సభ్యురాలు చిన్ని తదితరులు పాల్గొన్నారు.



## విజయవాడకు తరలి వెళ్ళిన బస్సులు

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమానికి వెళుతున్న బస్సులకు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. మండలం నుంచి ఐదు బస్సులు బయలుదేరి వెళ్లాయి. ఈ బస్సుల్లో డ్వాక్రా మహిళలు, ప్రభుత్వ అధికారులు టిడిపి నాయకులు, పలువురు ఈ కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వి.డేవిడ్, రామారావు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర @2047కి భారీగా తరలిన టీడీపీ శ్రేణులు



**నందిగామ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర @ 2047 కార్యక్రమానికి శుక్రవారం నందిగామ మండల ఏటి అవతల గ్రామాల నుండి భారీగా తెదేపా శ్రేణులు, ప్రజలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు తోట నాగమల్లేశ్వరరావు(బుజ్జి), మన్నే కళావతి, చెరుకూరు హైమారావు, మన్నేపల్లి వినయ్ కుమార్ మందా రమేష్. చవడం కోటేశ్వరరావు. అక్కి శెట్టి రామకృష్ణ మాడుగుల శేషమ్మ. కేశగాని రాణి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు విజన్ 2047 రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ చరిత్రను తిరగరాయన్నదని తద్వారా దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్ర భాగాన నిలవనున్నదని తెలిపారు.మంచి ఆలోచనా సరళి పది అంశాల రూపకల్పనతో ఐదు కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఉపయోగకరమైన డాక్యుమెంట్ ను ఈ సందర్భంగా చంద్రబాబు ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు.

## ప్రజలు ఇబ్బందులు పడకుండా తాగునీరందిస్తాం

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** ప్రజలు తాగునీటికి ఇబ్బందులు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని సర్పంచ్ టి సురేష్ అన్నారు. మండలంలోని కోడూరు గ్రామంలో వైఎస్ఆర్ క్లినిక్ సెంటర్, అంగన్వాడి కేంద్రానికి దగ్గరలో ఒక చేతిపంపు, నీటి కుళాయి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేష్ మాట్లాడుతూ హెల్త్ క్లినిక్ సెంటర్ వచ్చే ప్రజలకు, అంగన్వాడీలో ఉండే చిన్నారులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా తాగు నీరు అందించడానికి చేతి పంపు నీటి కుళాయిలు ఏర్పాటు చేశా మన్నారు. ప్రజా సమస్యల పరిష్క రించడానికి తమ వంతు కృషి చేస్తానన్నారు.



18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999